## అంబేద్కర్ ఆశయ సాధనకు సమిష్టిగా కృషి చేద్దాం






బుధవారం 15 ఏప్రిల్ 2026 పేజీలు : 8

# ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి





### జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి

జన గణనలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఇండ్ల గణన కార్యక్రమ ఏర్పాట్లపై సమీక్ష సమావేశంను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మే 11 నుంచి ప్రారంభమయ్యే ఇండ్ల గణన ప్రక్రియలో ఎలాంటి పొరపాట్ల కు తావు లేకుండా కచ్చిత త్వంతో నిర్వహించాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఇండ్ల జాబితా బ్లాకులను ముందుగానే సిద్ధం చేయాలని తెలిపారు. అలాగే ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం పూర్తి చేసి, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఇండ్ల గణన ప్రక్రియను క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించాలని, అన్ని వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని ఆమె సూచించారు. ఇండ్ల గణన, జన గణన జాబితా ఆధారంగా అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు ఇది కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపారు.

## డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ శిల్పిగా దేశానికి చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివి





డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ శిల్పిగా దేశానికి చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని ఐ ఎన్ టి యు సి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు కొనియాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పించారు.ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్, మినిమమ్ వేజ్ బోర్డు చైర్మన్, పర్మనెంట్ వేజ్ బోర్డు సభ్యులు జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు అన్ని ఏరియాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ప్రాంతంలో ఐ ఎన్ టి యు సి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు.

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



## డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనతో దేశాభివృద్ధి సాధ్యం

రాజ్యాంగ నిర్మాత, సమానత్వ సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనతోనే దేశాభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అ న్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ పెంపుదలకు మరో ఉద్యమం

**సామాజిక తెలంగాణ సాధన కోసం ఉద్యమకారుల ప్రతిజ్ఞ**

**మంచిర్యాల, 14, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**మంచిర్యాల జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమంను నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, సామాజిక న్యాయానికి చిరస్మరణీయ ప్రతీక అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తెలంగాణ ఉద్యమకారులు, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ 1200 మంది ఉద్యమకారుల బలిదానం, అలాగే అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 కారణంగానే భౌగోళిక తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని అన్నారు. అయితే ఇప్పటికీ సామాజిక తెలంగాణ సాధన పూర్తికాలేదని, దానికోసం మరో ఉద్యమం అవసరమని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు, పాలకవర్గాలు, యాజమాన్యాలు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ కార్మిక హక్కులను కాలరాస్తు న్నాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 1998లో కోల్ ఇండియా--సింగరేణి యాజమాన్యం మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం విశ్రాంత ఉద్యోగులకు మూడవ బెనిఫిట్ కింద కోల్ మైన్స్ పెన్షన్ స్కీం-1998 ను అమలు చేయాలని, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి మార్కెట్ ధరల పెరుగుదలకు అనుగుణం గా పెన్షన్ పెంచాలని ఉన్నప్పటికీ గత 28 సంవత్సరాలుగా ఒక్క పైసా కూడా పెంపు జరగలేదని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో వివిధ పథకాల కింద వృద్ధులకు 2016 రూపాయలు, 4016 రూపాయల వరకు పెన్షన్లు అమలు చేస్తున్నప్పటికీ, సింగరేణిలో 30



నుంచి 35 సంవత్సరాలు సంస్థ అభివృద్ధికి కృషి చేసిన విశ్రాంత ఉద్యోగులకు మాత్రం 350 నుంచి 1000 రూపాయల లోపు మాత్రమే పెన్షన్ వస్తుండటం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి విశ్రాంత కుటుంబాల పరిస్థితి వర్ణనాతీతమని పేర్కొన్నారు. కావున ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం, కోల్ ఇండియా యాజమాన్యం కలిసికట్టుగా చర్యలు తీసుకుని కరువు భత్యంతో కూడిన 50 శాతం పెన్షన్ పెంపు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులైన సింగరేణి మాజీ ఉద్యోగులకు ఆసరా పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి సంక్షేమ పథకాలను అర్హులందరికీ వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు రాళ్లబండి రాజన్న, అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పూదరి నరసయ్య, ఉపాధ్యక్షుడు ఏ గంగయ్య, నాయకులు మాదరమైన మల్లేష్, మోత్కూరి రాంబాబు, ఇందూరి రామయ్య, దొరిశెట్టి పోచయ్య, పోతురాజు చంద్రయ్య, రాచకట్ల రాజయ్య, ఆర్. రాంలాల్, పులి కృష్ణయ్య తదితరులు, ఉద్యమకారులు, ప్రజలు పాల్గొన్నారు.

# అంటరానితనం నిర్మూలనకు కృషిచేసిన మహనీయుడు అంబేద్కర్




శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్

**మంచిర్యాల, 14 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఒక గొప్ప సంఘ సంస్కర్త అని, అణగారిన, దళిత, బహుజన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పాటుపడ్డ మహనీయుడని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ కొనియాడారు. శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయంలో బాబాసాహేబ్ అంబేద్కర్ 135వ జయంతి కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏరియా ఎస్సీ లైజన్ ఆఫీసర్ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా జీఎం మునిగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి జీఎం తో పాటు ఎస్ఓటూ జీఎం, ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు గోషిక మల్లేషం, యుగంధర్ సాయి ల ఆధ్వర్యంలో బుద్ధవందనం, పంచశీల సూత్రాలను పఠించారు. అనంతరం కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జీఎం మునిగంటి శ్రీనివాస్ కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించా రు.



అంబేద్కర్ విశిష్టతపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన సింగరేణి పాఠశాల విద్యార్థు లకు జీఎం బహుమతులను అందజేశారు. అలాగే భారత రాజ్యాంగ ప్రవేశికను పఠించిన చిన్నారులను అభినందిస్తూ ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ అంబేద్కర్ అంటరానితనం నిర్మూలనకు అహర్నిశలు కృషి చేసిన మహనీయుడని అన్నారు. ప్రపంచం గుర్తించిన మహామేధావిగా, 32 డిగ్రీలు సాధించి, 190 దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారతదేశ అవసరాలకు అనుగుణంగా సమానత్వం, సామాజిక న్యాయం కల్పించే రాజ్యాంగాన్ని రూపొందించారని గుర్తు చేశారు. రిజర్వేషన్ల ద్వారా బలహీన వర్గాలకు ఉన్నత అవకాశాలు లభించాయని, సమాజంలో సమానత్వం సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం ఎన్. సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రెటరీ బాజీ సైద, ఉద్యోగుల సంఘం బ్రాంచి అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్సీ లైజన్ ఆఫీసర్ ఆనంద్ కుమార్, డీజీఎం (ఐఈడీ) రాజన్న, డీజీఎం (పర్సనల్) అనిల్ కుమార్, ఎస్టీ లైజన్ ఆఫీసర్ గుండే రావు, సీనియర్ పీఓ సురేందర్, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ ఏరియా ఐకే ఓసీపీలో మజ్జిగ పంపిణీ ప్రారంభం

**కార్మికుల ఆరోగ్య రక్షణకు సింగరేణి సంస్థ ప్రత్యేక చర్యలు**




**మంచిర్యాల, 14,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**రాష్ట్ర వ్యాప్తం గా ఎండలు దంచికొడుతు న్న నేపథ్యంలో కార్మికుల ఆరోగ్య రక్షణకు సింగరేణి సంస్థ ప్రత్యేక చర్యలు చేప డుతోంది. ఇందులో భాగం గా శ్రీరాంపూర్ ఏరియా లోని ఐకే ఓసీపీ ప్రాజెక్టులో ఎండ తీవ్రత నివారణ చర్యలలో భాగంగా మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమా న్ని ప్రారంభించారు. మొదటి షిఫ్ట్‌లో ఉద్యోగులకు బటర్ మిల్క్ ప్యాకెట్లను పంపిణీ చేశారు ఐకే గ్రూప్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ.వి. రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో విధులకు వచ్చి వెళ్లే సమయంలో ఉద్యోగులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పని ప్రదేశాల్లోనూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పండ్ల రసాలు, మజ్జిగ, ఇతర చల్లని పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, ధూమ పానం, మద్యపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ (ఆపరేషన్) జి. శంకర్, అధికారులు, మైనింగ్ సిబ్బంది, సూపర్వైజర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల కోసం పోరాడిన మహనీయుడు అంబేద్కర్

**మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు**



**మంచిర్యాల, 14, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**మంచిర్యాల పట్టణ మున్సిపల్ కార్పొరేషన్‌లో రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్టు యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు, 11వ డివిజన్ కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ సమక్షంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయనకు జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా "కార్మిక హక్కుల కోసం పోరాడిన మహనీయుడు అంబేద్కర్" అనే నినాదాలు మార్మోగాయి. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు సుధమల్ల హరికృష్ణ మాట్లాడుతూ, అంబేద్కర్ గారు కార్మికుల పని గంటలు, వేతనాలు, హక్కులను రాజ్యాంగంలో పొందుపరిచిన మహాను భావుడని తెలిపారు. ఆయన చూపిన మార్గంలోనే కార్మికుల సంక్షేమం కోసం అందరం కృషి చేయాలని అన్నారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్టు యూనియన్ నాయకులు, సభ్యులు, పారిశుధ్య కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు



**మంచిర్యాల, 14, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన మార్గాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పిలుపునిచ్చారు. సమానత్వం, న్యాయం, హక్కుల పరిరక్షణ అనే అంబేద్కర్ ఆశయాలను ప్రతి పౌరుడు తన జీవితంలో అమలు చేయడం ద్వారానే నిజమైన సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐ.వి చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ,అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా, అణగారి న వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానాయకుడని తెలిపారు. సమాజంలో సమానత్వం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని ఆయన బలంగా విశ్వసించారని గుర్తుచేశారు."విద్య, సంఘటితత, పోరాట స్ఫూర్తి ద్వారా మాత్రమే బలహీన వర్గాలు ముందుకు రావచ్చు అని అంబేద్కర్ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు విద్యను సాధనంగా చేసుకొని తమ జీవితాలను అభివృద్ధి చేసుకోవాలి. కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా సమాన భారత నిర్మాణమే ఆయన ఆశయం" అని ఆయన అన్నారు.అలాగే రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి కల్పించిన హక్కులను కాపాడుకోవడం, అదే సమయంలో బాధ్యతలను నిర్వర్తించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని ఆయన అన్నారు. యువత అంబేద్కర్ ఆలోచనలను అనుసరించి సమాజ మార్పుకు నాయకత్వం వహించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విగ్రహం వద్ద నాయకులు అంబేద్కర్ ఆశయాలపై నినాదాలు చేస్తూ ఘనంగా నివాళులు అర్పించారు.

# ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

## జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి





**మంచిర్యాల, 14, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**జన గణనలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా, సమర్ధవంతంగా నిర్వహించాలని జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఇండ్ల గణన కార్యక్రమ ఏర్పాట్లపై సమీక్ష సమావేశంను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మే 11 నుంచి ప్రారంభమయ్యే ఇండ్ల గణన ప్రక్రియలో ఎలాంటి పొరపాట్ల కు తావు లేకుండా కచ్చిత త్వంతో నిర్వహించాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఇండ్ల జాబితా బ్లాకులను ముందుగానే సిద్ధం చేయాలని తెలిపారు. అలాగే ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం పూర్తి చేసి, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఇండ్ల గణన ప్రక్రియను క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించాలని, అన్ని వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని ఆమె సూచించారు. ఇండ్ల గణన, జన గణన జాబితా ఆధారంగా అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు ఇది కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపారు.జిల్లా కేంద్రంలోని నస్పూర్ సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మున్సిపల్ కమిషనర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఇండ్ల గణన కార్యక్రమాన్ని అన్ని నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. గుర్తించిన బ్లాకులలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల సమన్వయంతో గణన ప్రక్రియ చేపడతామన్నా రు. అలాగే వారికి త్వరలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలకు దిక్సూచి అంబేద్కర్ రచించిన రాజ్యాంగం

మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు



**మంచిర్యాల, 14, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**ప్రపంచ దేశాల కు దిక్సూచిగా భారతదేశం నిలవడానికి ప్రధాన కారణం భారత రాజ్యాంగమని, ఆ రాజ్యాంగాన్ని రూపొందించిన మహానుభావుడు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ అని మంచి ర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. రాజ్యాంగం ద్వారా లభించిన హక్కులు బలహీన, అణగారిన, బడుగు వర్గాల అభ్యున్నతికి ఎంతో దోహదపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఈరోజు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా తమ ప్రభుత్వ హయాంలో నిర్మించిన బాబాసాహెబ్ అంబేద్కర్ అతిపెద్ద విగ్రహం వద్ద తాళాలు వేసి ఉంచడం అంబేద్కర్‌కు అవమానకరమని మాజీ ఎమ్మెల్యే తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన విగ్రహాన్ని మూసివేయడం సరైంది కాదని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గాదె సత్యం, కార్పొరేటర్లు పెట్టం స్వరూప-లక్ష్మణ్, అబ్దుల్ సత్తార్, మంచిర్యాల మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అంకం నరేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించడమే అంబేద్కర్‌కు మనమిచ్చే ఘన నివాళి

సింగరేణి భవన్‌లో డాక్టర్ బుద్దప్రకాశ్ జ్యోతి



**మంచిర్యాల, 14,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**రాజ్యాంగం ద్వారా ప్రజల కు హక్కులను ప్రసాదించడమే కాకుండా, సామాన్యుడికి అత్యున్న త స్థాయికి ఎదగడానికి అవకాశాలు కల్పించిన మహనీ యుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్దప్రకా శ్ జ్యోతి అన్నారు. సింగరేణి భవన్‌లో మంగళవారం నిర్వహించి న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడు తూ,కుల, మతాలకు అతీతంగా మనమంతా భారతీయు లమనే ఏకతాభావాన్ని పెంపొందించిన మహత్తర గ్రంథం రాజ్యాంగమని, దాన్ని మనకు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. మన నిత్య జీవితంలో బాధ్యతలను, విధులను సమర్థం గా నిర్వర్తించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన ఘన నివాళి అని తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ బుద్దప్రకాశ్ జ్యోతి అంబే ద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ వెంకన్న జాదవ్ (ఐఆర్‌టీఎస్), జీఎం (కోఆర్డినేషన్, మార్కెటింగ్) టి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరిం చాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి భవన్ అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకం

మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



**మంచిర్యాల, 14 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకమని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి కొనియాడారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మంచిర్యాల ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి మంత్రి మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, అంబేద్కర్ గారు కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా, సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని అన్నారు. "అంబేద్కర్ చూపిన విద్యా మార్గం ప్రతి యువతకు ప్రేరణ. చదువే ఆయుధంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరాలి. సమాజంలో అట్టడుగు వర్గాల అభివృద్ధి జరిగితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది" అని మంత్రి తెలిపారు. రాజ్యాంగం అందించిన హక్కులు ప్రతి పౌరుడి రక్షణ కవచమని, వాటిని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని ఆయన తెలిపారు. సామాజిక సమానత్వం సాధించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా ప్రతి ఒక్కరూ పని చేయాలని, యువత చదువు, క్రమశిక్షణ, పట్టుదలతో సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన సేవా కార్యక్రమాలను మంత్రి పరిశీలించారు.

# డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ శిల్పిగా దేశానికి చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివి

ఐ ఎన్ టి యు సి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు

బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళి





**మంచిర్యాల, 14 ఏప్రిల్ (ప్రజాజ్యోతి):** డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ శిల్పిగా దేశానికి చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని ఐ ఎన్ టి యు సి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు కొనియాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పించారు. ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్, మినిమమ్ వేజ్ బోర్డు చైర్మన్, పర్మనెంట్ వేజ్ బోర్డు సభ్యులు జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు అన్ని ఏరియాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ప్రాంతంలో ఐ ఎన్ టి యు సి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెట్టి శంకర్ రావు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి గౌరవప్రదంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గరిగె స్వామి, శ్రీనివాస్, ఎలుపుల ప్రవీణ్, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు అర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన జెట్టి శంకర్ రావు, డాక్టర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, విద్యా ప్రాముఖ్యతపై ఆయన చేసిన కృషి ప్రతి భారతీయునికి మార్గదర్శక మన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన పోరాటం దేశ



చరిత్రలో చిరస్మరణీయమని తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ నిర్మాణంలో ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. కార్మికుల హక్కుల పరిరక్షణలో కూడా అంబేద్కర్ సిద్ధాంతాలు ఎంతో ప్రాముఖ్య త కలిగి ఉన్నాయని, ఐ ఎన్ టి యు సి సంస్థ ఎల్లప్పుడూ కార్మికుల సంక్షేమం కోసం కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణం లో జరిగింది. పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సంకల్పించారు. చివరిగా, "అంబేద్కర్ మార్గంలో నడుస్తూ సమానత్వ సమాజాన్ని నిర్మించడం మనందరి బాధ్యత" అని జెట్టి శంకర్ రావు అన్నారు. ఈ సందర్భంగా జై భీమ్, జై హింద్, జై ఐఎన్టియుసి అని నినాదాలు చేశారు

## పి.సి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**జన్నారం,ఏప్రిల్14(ప్రజాజ్యోతి)**పూర్ణచంద్రరావు(పి.సి.ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎండాకాలంలో ప్రతి మంగళవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపడతారు.అందులో భాగంగా రెండవ వారం జన్నారం మండల కేంద్రంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ముదుగు ప్రవీణ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో మంగళవారం జరిగే వారసంతకు వివిధ మండలాల నుండి,గ్రామాల నుండి వచ్చే ఎండలో వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు స్వచ్ఛందంగా మజ్జిగ పంపిణే చేస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముదుగు ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరి కృష్ణారావు, నోముల రాజ్ కుమార్, మౌలానా, పీసీఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కాపాడేది రాజ్యాంగమే దానిపై దాడులను అడ్డుకుందాం

కలవేన శంకర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు



**మంచిర్యాల, 14 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** ప్రజాస్వామ్యాన్ని కాపాడేది రాజ్యాంగమేనని, రాజ్యాంగంపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంచిర్యాల ఐబీ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయం కోసం తన జీవితా న్ని అంకితం చేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియా డారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం రాజ్యాంగ పరిరక్షణ బాధ్యతను పక్కనబెట్టి, దేశాన్ని విభజించే విధానా లను అమలు చేస్తోందని విమర్శిం చారు. రాజ్యాంగంలోని సమానత్వం, స్వేచ్ఛ, సెక్యులరిజం వంటి ప్రాథమిక విలువలను క్షీణింపజేస్తూ ప్రజాస్వామ్యాన్ని బలహీన పరచే చర్యలు తీసుకుంటోందని ఆరోపించారు. ఇదే సమయంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సిద్ధాంతాలను దేశ పాలనలో ప్రతిబింబింపజేయడానికి ప్రయత్నించడం అత్యంత ప్రమాదకర మన్నారు. ఈ విధానాలు దేశ ఏకత్వాన్ని దెబ్బతీసే ప్రమాదం కలిగి ఉన్నాయని, విభజన, ద్వేషం, మతాధారిత రాజకీయాలు దేశ భవిష్యత్తును చీకట్లోకి నెట్టే ప్రమాదం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు, ఇప్పకాయల లింగయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి కలిందర్ అలీ ఖాన్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి దేవి పోచన్న, చాడ మహేందర్ రెడ్డి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి మారుపెల్లి రవి, జిల్లా సమితి సభ్యులు పొనగంటి యోసేపు తదితరులు పాల్గొన్నారు.

## వాంకిడి కాంగ్రెస్ కార్యాలయంలో బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** వాంకిడి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోజయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుర్నూలే నారాయణ ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘం పెద్దలతో కలిసి పూలమాలలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు గుర్నూలే మెంగజీ, పట్టణ అధ్యక్షులు మండోకర్ అనిల్, సెక్రటరీ సేండే హనుమంతు, డికొండ మహేష్, నాయకులు సెల్వట్కార్ పేంటు, మండోకర్ మల్లయ్య, చునర్కర్ శివాజీ, మహిళా నాయకురాలు ఉష పాల్గొన్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పుల కృష్ణతో పాటు అంబేద్కర్ సంఘం నాయకులు దుర్గం శ్రీనివాస్, విద్యాసాగర్, బాబురావు తదితరులు హాజరయ్యారు.

## రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

**డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ**

**టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం**




**మంచిర్యాల, 14 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకొని టీఎన్జీవో భవన్, మంచిర్యాలలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి సేవలు చిరస్మరణీయమని అన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, ఆయన ఆశయాలకు అనుగుణంగా విద్య, వైద్యం, న్యాయం ఉచితంగా ప్రతి ఒక్కరికీ అందే సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాబురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు కేజియా రాణి, శ్రీనివాస్, రామ్ కుమార్, తిరుపతి, సంయుక్త కార్యదర్శి సునీత, ప్రభు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మోసిన్, స్పోర్ట్స్ సెక్రటరీ కుమార్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్, ప్రశాంత్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు



**మంచిర్యాల, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, సామాజిక న్యాయానికి చిరస్మరణీయ ప్రతీక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం "జోహార్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్", "అమర్ హై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అమర్ హై" అంటూ నినాదాలతో కార్యక్రమ ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను అందరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. సామాజిక సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు ప్రతి విద్యార్థి జీవితానికి మార్గదర్శకం కావాలి

**ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె. రజిత**

**తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, మంచిర్యాలలో 135వ జయంతి వేడుకలు**




**మంచిర్యాల, 14, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, మంచిర్యాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రోగ్రాం ఆఫీసర్ కె. రజిత నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన జీవిత విశేషాలు, సామాజిక సేవలను స్మరించుకుంటూ మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె. రజిత మాట్లాడుతూ, "డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన నాయకుల్లో ఒకరు. ఆయన న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజ్యాంగ రూపకర్తగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. సమానత్వం, స్వేచ్ఛ, విద్య, సామాజిక న్యాయం అనే ఆయన ఆశయాలను ప్రతి విద్యార్థి తన జీవితంలో ఆచరించాలి. ముఖ్యంగా విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకొని కృషి, పట్టుదలతో ముందుకు సాగితేనే నిజమైన అంబేద్కర్‌కు ఘన నివాళి అర్పించినట్లవుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు టి. కవితా రాణి, ఎం. ప్రణయ, జి. సంధ్యారాణి, హెల్త్ సూపర్వైజర్ ఎన్. లక్ష్మి, అలాగే విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ముగిసింది

## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ.



**జన్నారం,ఏప్రిల్14(ప్రజాజ్యోతి)** జన్నారం మండల కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రంలో మండల ఫైర్ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను, కరపత్రాలను మంగళవారం పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ లు అవిష్కరించారు. 1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబైలో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో చనిపోయిన సిబ్బందికి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. మండల ఫైర్ అధికారి శ్రీనివాస్ అగ్నిమాపక శాఖ జెండా సగం ఎగరవేశారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం రోజున మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉదయం 11 గంటలకు అగ్ని ప్రమాదాల నివారణపై భారీ అవగాహన సదస్సు ఉంటుందని కావున ఈ సదస్సుకు మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. వారోత్సవాల సందర్భంగా అగ్నిమాపక కేంద్రంలో ఏర్పాటు చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అప్పాల జలపతి,పొనకల్ వార్డ్ సభ్యులు, అగ్నిమాపక సిబ్బంది సతీష్, రవీందర్ రెడ్డి, చంద్రయ్య, వినోద్, ప్రశాంత్, శ్రీకాంత్, శివ కృష్ణ, ఉదయ్ కిరణ్, కళ్యాణ్, శ్రీనివాస్, మహేందర్ పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి



**మంచిర్యాల, 14,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంచిర్యాల రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహప్రాంత ప్రచారక్ ప్రభు కుమార్ మాట్లాడుతూ,అంబేద్కర్ చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. రాజ్యాంగాన్ని పరిరక్షించడం ప్రతి పౌరుని ముఖ్య బాధ్యత అని ఆయన అన్నారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కులతో పాటు విధులను కూడా కచ్చితంగా పాటించి నప్పుడే దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆయన స్పష్టం చేశారు. అంబేద్కర్ ఆశయాలు సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావం అనే విలువలపై ఆధారపడి ఉన్నాయని, వాటిని ఆచరణలో పెట్టడం ద్వారా సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. యువత అంబేద్కర్ సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవాహ కృష్ణ భాస్కర్, సహకార్యవాహ శ్రీనివాస్, జిల్లా ప్రచారక్ నాగరాజు, రామకృష్ణ, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు.

# టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం. హుస్సేనీ ముజీబ్‌లకు ఘన సన్మానం

**మంచిర్యాల, 14 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** రెండవసారి ఏకగ్రీవంగా టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన డా. ఎస్.ఎం. హుస్సేనీ ముజీబ్‌లకు టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ నాంపల్లి టీఎన్జీవో భవన్‌లో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యం లో కేంద్ర సంఘం నాయకుల కు శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి గారు కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ గారితో ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. దీనికి స్పందించిన కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ గారు త్వరలోనే గౌరవ ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేసి ఉద్యోగుల సమస్యలు పరిష్కార దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. టీఎన్జీవో మంచిర్యాల జిల్లా మాజీ కార్యదర్శి భూముల రామ్మోహన్ సేవలను గుర్తు చేస్తూ ఈ సందర్భంగా సన్మానం నిర్వహించారు. అలాగే టీఎన్జీవో మంచిర్యాల జిల్లాలో ఏర్పడిన ఖాళీలను కో-ఆప్షన్ పద్ధతిలో భర్తీ చేస్తూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కార్యదర్శిగా బొడ్డ శ్రావణ్ కుమార్ , ఆర్గనైజింగ్ సెక్రటరీగా మోసిన్ అహ్మద్ , స్పోర్ట్స్ సెక్రటరీగా కుమార్ లను ఎన్నుకోవడం జరిగింది. తదుపరి నూతనంగా ఎన్నికైన వారిని కేంద్ర



సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం. హుస్సేనీ ముజీబ్ , జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి , కేంద్ర సంఘం కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య గారు, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు , మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షులు కందుకూరి సురేష్ బాబు ఆదిలాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు సంద అశోక్ , కోశాధికారి సతీష్ కుమార్ , ఉపాధ్యక్షులు రామ్ కుమార్ తిరుపతి నరేందర్ మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ , కార్యదర్శి అజయ్ ప్రశాంత్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్ లక్సెట్టిపేట యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్ చెన్నూర్ యూనిట్ అధ్యక్షులు వేణు కన్నెపల్లి యూనిట్ అధ్యక్షులు పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

# రహదారి నిబంధనలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం

: కలెక్టర్ కె. హరిత

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** రహదారి భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హరిత సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించి న "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులర్పించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడు రహదారి నిబంధనలను పాటించాలని అన్నారు. ప్రజల్లో అవగాహన పెరిగితేనే రోడ్డు ప్రమాదాలను తగ్గించగలమని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వేసు కోవాలని సూచించారు. అతివేగం, రాంగ్ రూట్, ట్రిపుల్ రైడింగ్ వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ మాట్లాడుతూ



డ్రైవింగ్ చేయడం అత్యంత ప్రమాదకరమని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకోవాలని, 'గోల్డెన్ అవర్'లో చికిత్స అందితే ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. రహవీర్ పథకం ద్వారా గాయపడిన వారిని ఆసుపత్రికి చేర్చిన వారికి రూ. 25 వేల నగదు ప్రోత్సాహకం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్‌పర్సన్ ఎండి. అహ్మద్, జిల్లా రవాణా అధికారి రామచందర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ లేకుండా ప్రమాదం జరిగితే తలకు కలిగే గాయాలను వాటర్‌మెలన్ ద్వారా ప్రదర్శించా రు. అనంతరం రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్135వ జయంతి వేడుకలు

**జన్నారం,ఏప్రిల్14(ప్రజాజ్యోతి)** జన్నారం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జన్నారం మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి, మండల కేంద్రంలోని ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహానికి



పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించి జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, దాదాసాహెబ్ వాల్మే అవార్డు గ్రహీత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలకనుగుణంగా మనం ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు భరత్ కుమార్,బోర్లకుంట ప్రభుదాస్,గడ్డం శ్రీనివాస్,దుమల్ల రమేష్, అంబేద్కర్ అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు మార్గదర్శకం: రూపనార్ రమేష్



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రూపనార్ రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడు తూ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని, సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రైతు అధ్యక్షులు మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మారుతి పటేల్, బీసీ సంక్షేమ సంఘం ఆసిఫాబాద్ డివిజన్ యువజన సంఘం అధ్యక్షులు బొట్టుపల్లి ప్రశాంత్, అఖిల భారత మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగోసే శంకర్, ఆసిఫాబాద్ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఇగూరపు సంతోష్ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, యువకులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా దేశానికి చేసిన సేవలు అపారమైనవి

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**అంబేద్కర్ జయంతి సందర్భంగా మంచిర్యాల ఐబీ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు**



**మంచిర్యాల, 14, ఏప్రిల్ (ప్రజాజ్యోతి):** భారత రాజ్యాంగ రూపకర్త డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అపార మైనవని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎంపీ ఘన నివాళులు అర్పించారు. డా. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి ప్రతి భారతీయుడికి ఆదర్శమన్నారు. అంబేద్కర్ చూపిన మార్గం సమాజ అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తుందని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని తెలిపారు. విద్య, చైతన్యం, ఐక్యతతోనే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల సేవలతోనే పరిశుభ్రంగా నగరం

-బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి

కార్మికుల కాళ్లు కడిగి సన్మానం

నూతన వస్త్రాల అందజేత

మంచిర్యాల ఏకలవ్య ఆశ్రమంలో అరుదైన దృశ్యం



**మంచిర్యాల, 14 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంచిర్యాల పట్టణంలోని ఏకలవ్య ఆశ్రమంలో ఒక అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన పారిశుధ్య కార్మికులను సన్మానిస్తూ, వారి కాళ్లు కడిగి గౌరవించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ లు కలిసి పారిశుధ్య కార్మికులకు కాళ్లు కడిగి సన్మానం చేసి, వారికి నూతన వస్త్రాలు అందజేశారు.ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, ప్రతి రోజు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలకు సేవలు అందిస్తున్న పారిశుధ్య కార్మికులను గుర్తించడం ఆనందంగా ఉందన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషమన్నారు. ఉదయం నుండి రాత్రి వరకు ఎలాంటి పరిస్థితుల్లోనైనా తమ ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని కార్మికులను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, దుర్గం అశోక్, కస్తూరి నాగరాజు, బొట్ల అనిత, ఆకుల అశోక్ వర్ధన్, జయరామ రావు, అమిరిశెట్టి రాజ్ కుమార్, మంత్రి రామన్న, కొండ వెంకటేష్, చిరంజీవి, తరుణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌కేపీ సీహెచ్‌పీలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్‌కేపీ సీహెచ్‌పీలో డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సంధ్యా రాజా రమేష్, వైస్ చైర్‌పర్సన్ సరితా శ్రీనివాస్, మందమరి ఏరియా ఎస్సీ, ఎస్టీ లైజాన్ ఆఫీసర్ చంద్రమౌళి, అసోసియేషన్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ హరి రామకృష్ణ పాల్గొన్నారు.ముఖ్య అతిథులు జెండా ఆవిష్కరణ చేసి, బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి అక్బర్ అలీ, సంఘ అధ్యక్షులు రాములు, ఫిట్ కార్యదర్శి ప్రజోత్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మధుబాబు, నాయకులు నాగరాజు, తిరుపతి, మహేందర్, ఆనందరావు, రాజేంద్రప్రసాద్, వెంకటస్వామి, భాస్కర్, మాస్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కలలను నిజం చేసే శక్తి కాంగ్రెస్‌కే: సుగుణక్క



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పాల్గొన్నారు.జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత అంబేద్కర్ ఆశయాలను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేసే దిశగా కట్టుబడి పని చేస్తోందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, వారికి విద్య, ఉపాధి, గౌరవ జీవనం కల్పించడంలో ప్రభుత్వం ముందంజలో ఉందని పేర్కొన్నారు. అంబేద్కర్ కలల భారతాన్ని సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పోరాట స్ఫూర్తిని మరువవద్దు.

--మున్సిపల్ చైర్ పర్సన్ దొంత అంజలి.



**లక్షెట్టిపేట, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి)** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పోరాట స్ఫూర్తిని మరువవద్దని మున్సిపల్ చైర్ పర్సన్ దొంత అంజలి-నర్సయ్య పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ రచన ద్వారా నేడు భారత్ లో ప్రజాస్వామ్యం అత్యంత భద్రమైన స్థానంలో ఉందన్నారు. నవ భారత నిర్మాత అంబేద్కర్ ఆశయాలను అందరూ పాటించాలని కోరారు. సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ కృషి చేశారని వివరించారు.అనంతరం పంచశీల జెండా ఆవిష్కరణ చేశారు.అంతకుముందు పట్టణంలోని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు అవునూరి లచ్చన్న, జిల్లా నాయకులు శనిగారపు లింగన్న, మండల అధ్యక్షులు రాందాస్, కౌన్సిలర్ బిరుదుల సత్యనారాయణ, అధిక సంఖ్యలో నాయకులు, అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని పాదయాత్ర



**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్14(ప్రజాజ్యోతి)** లక్షెట్ పేట్ మండలంలోని శాంతపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు అవునూరి అఖిల్ ఆధ్వర్యంలో కలాల వరప్రసాద్ సమన్వయంలో డా.బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మంచిర్యాల ఐ.బి చౌరస్తా నుండి శాంతపూర్ గ్రామం వరకు ప్రత్యేక పాదయాత్ర నిర్వహించారు.ఈపాదయాత్రలో అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. గ్రామ,మండల,జిల్లా కమిటీల సభ్యులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని జయంతిని విజయవంతం చేశారు. ప్రతి జిల్లాలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని వారు కోరారు.డా.బి.ఆర్. అంబేద్కర్ పట్ల ఉన్న గౌరవం, అభిమానం వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని నిర్వాహకులు తెలిపారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో రోడ్డు భద్రత సందేశం.

'అరైవ్ అండ్ అలైవ్' కార్యక్రమం ద్వారా అవగాహన.



**మందమర్రి, ఏప్రిల్ 14( ప్రజాజ్యోతి ):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మందమర్రి చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా 'అరైవ్ అండ్ అలైవ్' రోడ్డు భద్రత వారోత్సవాల భాగంగా ప్రజల్లో అవగాహన కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 13 నుంచి 18 వరకు నిర్వహిస్తున్న ఈ వారోత్సవాల్లో మంత్రి వివేక్ వెంకటస్వామి, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ పాల్గొన్నారు.మంత్రి మాట్లాడుతూ, "రోడ్డు భద్రతపై అవగాహన పెంపుతోనే ప్రమాదాలను తగ్గించవచ్చు.ప్రతి వాహనదారుడు నిబంధనలు కచ్చితంగా పాటించాలి" అని పేర్కొన్నారు. అలాగే, "ప్రభుత్వం రహదారులు నిర్మించినప్పటికీ, వాటిని వినియోగించే ప్రజలు క్రమశిక్షణతో వ్యవహరించడం అవసరం" అని అన్నారు.డీసీపీ ఏ. భాస్కర్ మాట్లాడుతూ, "సురక్షిత ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, యువత, ప్రజాప్రతినిధులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. అనంతరం పాల్గొన్న వారు రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, మందమర్రి సిఐ పరస రమేష్, ఎస్ఐ నరేష్ తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో ప్రజలు, యువత హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎస్టిపిపిలో అంబేద్కర్ జయంతి ఘన వేడుకలు

**జైపూర్ ఏప్రిల్ 14:ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని సింగరేణి విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ లో భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈడీ సిహెచ్. చిరంజీవి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.క్రికెట్ స్టేడియంలో అంబేద్కర్ భారీ చిత్రపటాన్ని రంగవల్లులతో అలంకరించి అధికారులు ఉద్యోగులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కలిసి మానవహారంగా ఏర్పడి విశేషంగా ఆకట్టుకున్నారు.అనంతరం స్టేడియం నుంచి మెయిన్ గేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ అనంతరం చిత్రపటానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు సమర్పిస్తూ ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఓపెన్ ఆడిటోరియంలో నిర్వహించిన సభలో ఈడీ జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జయంతి వేడుకలను మరింత ఉత్సాహంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఈడీ మాట్లాడుతూ అంబేద్కర్‌ను రాజ్యాంగ శిల్పిగా మహోన్నత సామాజిక సంస్కర్తగా కొనియాడారు. జయంతిని జ్ఞాన దినోత్సవంగా జరుపుకోవడం ద్వారా ఆయన ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అంటరానితనం నిర్మూలనకు విద్యే ప్రధాన ఆయుధమని, ప్రతి ఒక్కరూ



విద్యాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఇటీవల నిర్వహించిన రక్తదాన శిబిరంలో 77 మంది పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. బోధించు, సమీకరించు, పోరాడు అనే అంబేద్కర్ నినాదాన్ని స్మరించుకుంటూ, దళితులు, మహిళల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జీఎం ఎం. నరసింహారావు, ఏఐటియుసి ఫిట్ సెక్రెటరీ సత్యనారాయణ, గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డి. పంతుల,పర్సనల్ డీజీఎం కిరణ్ బాబు, ఎస్సి, ఎస్టి లైసన్ అధికారులు,బిసి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పవర్ మెక్ సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.సిఐఎస్ఎఫ్ సిబ్బంది, కాంట్రాక్టు కార్మికులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి



**రామకృష్ణాపూర్,ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):**దళిత,బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.భీమ్ రావు రాంజీ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని, క్యాతనపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు, ప్రజాప్రతి నిధులు అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం లో పురపాలక సంఘ చైర్‌పర్సన్ గొడిసెల సంధ్యారాణి, కమిషనర్ మారుతి ప్రసాద్, వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత, కౌన్సిల్ సభ్యులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనతో దేశాభివృద్ధి సాధ్యం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 14, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**రాజ్యాంగ నిర్మాత, సమానత్వ సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనతోనే దేశాభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అ న్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాత రాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ తదితరులు, బీసీ సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.తదనంతరం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో డీసీపీ ఎ. భాస్కర్, అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు తదితరులతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,భారత రాజ్యాంగ నిర్మాతగా, దళిత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు సదా స్మరణీయమని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించడంతో పాటు సమాజంలో సమానత్వం, మహిళా అభివృద్ధి, కుల--మత--వర్గ భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించే దిశగా రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు. విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి సమాన అవకాశాల కోసం పోరాడిన మహనీయు డని కొనియాడారు.భారత రాజ్యాంగం ప్రపంచంలోని పలు దేశాల రాజ్యాంగాల ప్రేరణతో రూపొందించ బడిందని, అందువల్ల దేశ పరిపాలన సులభతరం అయిందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌కు రాజ్యాంగం ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. సంక్షేమ పథకాల అమలు



రాజ్యాంగం ప్రకారమే జరుగుతుందని, ప్రతి ఒక్కరికీ విద్య, స్వేచ్ఛ, సమాన హక్కులు రాజ్యాంగం ద్వారా కల్పించబడుతున్నాయని తెలిపారు.డీసీపీ ఎ. భాస్కర్ మాట్లాడుతూ, అంబేద్కర్ విశ్వ మానవతావాది అని అ న్నారు. తాను ఎదుర్కొన్న కష్టాలు మరెవ్వరూ అనుభవించకూడదనే సంకల్పంతో సమానత్వానికి పునాది వేశారని చెప్పారు. మహిళలకు అవకాశాలు, కార్మికులకు 8 గంటల పని విధానం, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు వంటి కీలక సంస్కరణలకు కృషి చేశారని తెలిపారు.అనంతరం అంబేద్కర్‌పై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు బీర్పూర్ శ్రీనివాస్ రచించిన, మామిళ్ళ లచ్చన్న ఆలపించిన గీతాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నాటకాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహకాలు అందజేశారు.అంతకు ముందు రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్శీ మధుకర్, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, బీసీ సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత, గొప్ప సామాజిక సంస్కర్త, న్యాయవాది

**ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె నర్సింగ్ మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులు, 4వ డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్**

**ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు**



**మంచిర్యాల, 14,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత, గొప్ప సామాజిక సంస్కర్త, న్యాయవాది అని ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె నర్సింగ్, మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులు, 4వ డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్ తెలిపారు.అంబేద్కర్ 135వ జయంతి సంద ర్భంగా ఎస్సీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో సీసీసీ కార్నర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా గొప్ప సామాజిక సంస్కర్త, న్యాయవాది, ఆర్థికవేత్త అని పేర్కొన్నారు. అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతూ దళితులు, మహిళలు, కార్మికు ల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం నిరంత రం శ్రమించిన ప్రపంచ మేధావి భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ ఆధునిక భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు.భూమి, ఆకాశం ఉన్నంతవరకు అంబేద్కర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో నిలిచిపోతుందని, రాజ్యాంగ రూపంలో ఆయన ఎప్పటికీ సజీవంగా ఉంటారని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు ఆయన జీవిత చరిత్ర, త్యాగాలు, పోరాటాలు పాఠ్యాంశాలుగా చేయాలని, కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం, భవనం నిర్మించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం నాగరాజ్, యూత్ జిల్లా అధ్యక్షుడు బింగి సదానందం, నాయకులు డి మురళి, జె మొగిలి, ఎం సారయ్య, పి రవి, సిహెచ్ వాసు, కె వినయ్ ప్రకాష్, ఎం శ్యాముల్, బి ఒదెలు, కొమురయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# టెండర్ ఆలస్యం... 220 కుటుంబాలు రోడ్డున

సింగరేణిలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల ఆందోళన ఉధృతి..

మంత్రికి మెమోరాండం -- త్వరలో పరిష్కారం చేస్తామని హామీ..

**మందమర్రి, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి ):** సింగరేణి మందమర్రి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్య తీవ్ర స్థాయికి చేరుకుంది. టెండర్ ప్రక్రియలో జరిగిన జాప్యం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా సుమారు 220 కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడిన దుస్థితి నెలకొంది. జీవనోపాధి కోల్పోయిన గార్డులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిరవధిక ఆందోళన కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రిని కలిసి కార్మికులు, సిఐటియు నాయకులు తమ సమస్యలను వివరించి మెమోరాండం సమర్పించారు. కార్మికుల సమస్యను శ్రద్ధగా విన్న మంత్రి, "ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్యను అత్యవసరంగా పరిష్కరిస్తాం. సంబంధిత ఏరియా జీఎంతో మాట్లాడి త్వరలోనే చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ, గత వారం రోజులుగా నిరంతర పోరాటం చేస్తున్న గార్డుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. కార్మికుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుంది, అని స్పష్టం చేశారు. అంబేద్కర్ జయంతి



సందర్భంగా కార్మికులు డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ రంగు రాజేశం ముఖ్య అతిథిగా పాల్గొని, డా. బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంతో కార్మికులకు హక్కులను సాధించారు. ఆ హక్కులను కాపాడుకోవాలంటే ఐక్య పోరాటాలే మార్గం, అని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మిక హక్కులను హరించడానికి జరుగుతున్న ప్రయత్నాలను ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గ ఐక్యతే అంబేద్కర్‌కు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటారు. సమస్య త్వరగా పరిష్కారమవుతుందనే ఆశాభావంతో ఆందోళన కొనసాగిస్తున్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు సమిష్టిగా కృషి చేద్దాం



: కలెక్టర్ హరిత



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం, దేశంలోని అన్ని వర్గాలకు ఆర్థిక, సామాజిక, న్యాయ, రాజకీయ రంగాలలో సమన్యాయం కలగాలని ఆకాంక్షించిన మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్, సిర్పూర్ శాసనసభ్యులు కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కాప్డే అనిల్, మున్సిపల్ చైర్పర్సన్ మెంగ్రె, వైస్ చైర్పర్సన్ ఎండి. అహ్మద్ తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరిత మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యత సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారని గుర్తుచేశారు. యువత దేశాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. సిర్పూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యం పొందుతున్నాయని తెలిపారు. యువత విద్యపై దృష్టి పెట్టి ఉన్నత స్థానాలు సాధించాలని సూచించారు. ఆసిఫాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం కోసం కృషి చేసిన మహనీయుడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జీవితాలపై నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు అందజేశారు. అనంతరం అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల ప్రతినిధులు, అంబేద్కర్ సేవా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల కోసం అంబేద్కర్ కృషి మరవలేం

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**మంచిర్యాల, 14, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి ఎన్నటికీ మరవలేమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ జీవితాంతం చేసిన పోరాటం ఆదర్శప్రాయమన్నారు. దూరదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు మార్గదర్శకుడిగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ జీవితం నుండి ప్రేరణ పొందుతూ రాజ్యాంగంలో పొందుపరచిన సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం వంటి విలువలను కాపాడాలని, ఆయన ఆశయాలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, సీసీ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ పోరాటం ఆదర్శం



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)**ఆసిఫాబాద్ మండలంలోని ఈదులవాడ గ్రామపంచాయతీ పరిధిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ కళ్యాణి సతీష్, ఉప సర్పంచ్ ప్రేమ్ సాగర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా యువజన అధ్యక్షులు మామిడి కిరణ్, కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ మండల కోఆర్డినేటర్ షేక్ అబ్బు షాహీద్, గ్రామ అధ్యక్షులు కృష్ణమూర్తి, జోగుల సాయివంశీ, అశోక్, ఎగిరపు సంతోష్, మిట్ట సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## –విగ్రహావిష్కరణ, నూతన భవన ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

**దండేపల్లి, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):** రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంచిర్యాల నియోజకవర్గంలోని దండేపల్లి మండలంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.

**రెబ్బెనపల్లిలో విగ్రహావిష్కరణ**

మండలంలోని రెబ్బెనపల్లి గ్రామంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సొంత నిధులతో ఏర్పాటు చేసిన డా.బి.ఆర్. అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఆయన ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ.. గ్రామానికి విగ్రహాన్ని విరాళంగా అందజేసిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**దండేపల్లిలో అంబేద్కర్ భవనం ప్రారంభం**

అనంతరం దండేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అక్కడ నూతనంగా నిర్మించిన అంబేద్కర్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.



**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:**

"అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలి. ఆయన చూపిన బాటలో నడుస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలి. నియోజకవర్గ అభివృద్ధికి, బహుజనుల సంక్షేమానికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని అన్నారు.?ఈ కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, స్థానిక సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అంబేద్కర్ సంఘం ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచన విధానం నేటి తరానికి ఆదర్శప్రాయం

**ఎమ్మెల్యే బొజ్జు పటేల్**

**మొర్రిగూడలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ.**

**జన్నారం,ఏప్రిల్14(ప్రజాజ్యోతి)** అంబేద్కర్ ఆలోచన విధానం నేటి యువతకు ఆదర్శప్రాయమని, ఆయన ఆశయాలకనుగుణంగా యువత ముందుకు సాగాలని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 15వ జయంతి సందర్భంగా జన్నారం మండలంలోని మొర్రిగూడ ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన నూతన అంబేద్కర్ విగ్రహాన్ని మంగళవారం ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ కృషి వల్లనే నేడు బడుగు బలహీన వర్గాలు రిజర్వేషన్ ఫలాలు పొందుతూ, ఉన్నత స్థాయిలో ఉన్నారని సమాజంలో గౌరవం పొందుతున్నాం అని,నేటి సమాజంలో చదువుతోనే యువతకు భవిష్యత్ అన్నారు. ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ముఖ్య ఉద్దేశం సమాజంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే అంబేద్కర్ ని ప్రతి ఒక్కరు స్ఫూర్తి గా తీసుకొని కష్టపడి చదువుకోవాలన్నారు. దేశంలో భారత రాజ్యాంగ రక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం,బిజెపి



ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన రాజ్యాంగాన్ని నీరుగార్చలేరని అన్నారు. మనం అనుభవిస్తున్న ప్రతి పదవి,మన ఫలాలు, అనుభవిస్తున్న రిజర్వేషన్లు అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం వల్లనే అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాళ్లపెల్లి విజయ లచ్చన్న, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు దుర్గం లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీఖాన్,అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు భరత్ కుమార్,మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్ర శేఖర్, సుధాకర్ నాయక్,మామిడిపెల్లి ఇందయ్య,రమేష్ స్థానిక గ్రామస్తులు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్‌తో భేటీ

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 14 ।** ప్రజా జ్యోతి అంబేద్కర్ సచివాలయంలో 135వ అంబేద్కర్ జయంతి సంద ర్భంగా చునర్కర్ కిషన్, ఆయన సతీమణి ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, వారి సాధికారత కోసం చేపట్టాల్సిన చర్యలపై చర్చ జరిగింది. కాంగ్రెస్ పార్టీలో అణగారిన వర్గాలకు మరింత ప్రాధాన్యత కల్పించాలన్న అంశంపై కూడా అభిప్రాయాలు పంచుకున్నారు. అదేవిధంగా తెలంగాణలో సామాన్య ప్రజల అభివృద్ధి కోసం చేపట్టే కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు తీరు గురించి కూడా చర్చించారు. దీర్ఘకాలంగా పార్టీ కోసం కృషి చేస్తున్న కార్యకర్తలకు తగిన గుర్తింపు, సముచిత స్థానం కల్పించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా



ప్రస్తావించారు.

## వయోవృద్ధులు డే కేర్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**: కలెక్టర్ హరిత**



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** వయోవృద్ధులు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన డే కేర్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హరిత సూచించారు. మంగళ వారం జూబ్లీ మార్కెట్ ప్రాంతంలో మహిళా, పిల్లల, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ప్రణామ్' వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను ఆసిఫాబాద్ శాసన సభ్యులు కోవ లక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కావ్దే అనిల్, మున్సిపల్ చైర్‌పర్సన్ మెంగ్రే ఆకాష్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డే కేర్ సెంటర్ ద్వారా వయోవృద్ధులకు మెరుగైన సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేస్తుందని చెప్పారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, వయోవృద్ధులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం: సుగుణక్క

**అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించిన సుగుణక్క**



**కేరమేరి ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** కెరమెరి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం మార్గంలోనే దేశం ముందుకు సాగాలని పేర్కొన్నారు. పేదలు, దళితులు, ఆదివాసీల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు అపారమని కొనియాడారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం కోసం కట్టుబడి ఉందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించడం, విద్యా మరియు ఉపాధి అవకాశాలను పెంపొందించడం ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ మండల అధ్యక్షులు గైక్వాడ్ శివాజీ, కోవ ఇందిర, మిలింద్, రమేష్, జాదవ్ సాంబాజీ, సుజాయిత్ ఖాన్, కొత్రంగే తిరుపతి, మాజీ ఎంపిటిసి గోగర్ల రాజయ్య, రాథోడ్ సుదర్శన్, మహమ్మద్, బాలాజీ, వెంకటేష్, అంబదాస్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నా బెండార గ్రామంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు చిన్నా బెండార గ్రామంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భం గా గ్రామ ప్రజలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ ఉప సర్పంచ్ మొహర్లే రమేష్, గ్రామ పటేల్ అన్నారావు, గావీజ చైర్మన్ మొహర్లే నామ్ దేవ్, నికురే ధర్మయ్య స్వామి పాల్గొన్నారు. వారు అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.గ్రామంలోని యువత విద్యపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకున్నారు.

## సిర్పూర్ (టి)లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**అంబేద్కర్ భవన్లో పంచశీల జెండా ఎగర వేసి బాబాసాహెబ్ చిత్ర పటానికి**

**పూల మాలలు వేసి నివాళులు అర్పణ, జై భీమ్ నగర్ యూత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**



**ఏప్రిల్ 14, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్ (టి) మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో అంబే ద్కర్ సంఘం అధ్యక్షులు దేవిదాస్ ఆధ్వర్యంలో భీం రావు రాంజీ అంబేద్కర్ 13 5వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూల బాబాసాహెబ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. పంచశీల జెండా ఎగరవేసి అన్న దాన కార్యక్రమం నిర్వ హించారు. అదేవిధంగా భీమ్ నగర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి ఘన నివాళులు అర్పించారు. పంచశీల జెండా ఎగుర వేసి అన్నదాన నిర్వహిం చిన అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ జై భీమ్ నగర్ అంబేద్కర్ విగ్రహం నుండి డౌనల్ ఏరియా మీదుగా పెట్ మహిళా అనుకొని బస్టాండ్ చౌరస్తాకు చేరు కొని అంబేద్కర్ భవన్ లో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. వృద్ధులు మహిళలు యువకులు డ్యాన్స్ తో కేరింతలు చేస్తూ నృత్యాలు చేశారు. ఇలా బాబాసాహెబ్ కు ఘనంగా నివాళులు అర్పించి కొనియాడారు. డీజే పాటలతో ర్యాలీలో పాల్గొన్నారు.అట్టి సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే ఈరోజు భారత దేశం ఏకతాటిపై నడుస్తుందని అన్నారు. అంబేద్కర్ అడుగుజాడ ల్లో నడవాలని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు.

# రాజ్యాంగ హక్కుల కోసం కార్మికులు ఐక్యం కావాలి

**అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఐటీయూ నాయకులు**



**మంచిర్యాల, 14, ఏప్రిల్ (ప్రజాజ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఈరోజు శ్రీరాంపూర్ యూనియన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి బ్రాంచ్, పిట్ నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం దళితుల నాయకుడు మాత్రమే కాదని, ఆయన గొప్ప కార్మిక పక్షపాతి అని కొనియాడారు. నేడు కార్మికులు అనుభవిస్తున్న 8 గంటల పని దినం, సమాన పనికి సమాన వేతనం, మహిళా కార్మికులకు ప్రసూతి సెలవులు, కార్మిక సంఘాల గుర్తింపు వంటి అనేక హక్కుల సాధనలో అంబేద్కర్ చేసిన కృషి అపారమని తెలి పారు.సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు, మెరుగైన వైద్య సదుపాయాలు, ప్రమాద రహిత పని వాతావరణం కల్పించేందుకు సీఐటీయూ నిరంతరం కృషి చేస్తుందని నాయకులు అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ కలలను సాకారం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. సింగరేణి పరిరక్షణ కోసం కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో బ్రాంచ్ కార్యదర్శి కస్తూరి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు మిడివెల్లి శ్రీనివాస్, తోడే సుధాకర్, సాయిల శ్రీనివాస్, శ్రీపతి బానేశ్, పెరుక సదానందం, ఫిట్ సెక్రటరీ ఇప్ప నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌పై కేసు నమోదు చేయాలంటూ బీఆర్ఎస్ ఫైర్




**జైపూర్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని ఇందారం గ్రామంలో రాజకీయ వేడి ఒక్కసారిగా పెరిగింది. గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఫయాజ్ వ్యవహారశైలి పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్ను ఆశ్రయించారు. మంచిర్యాలలో జరిగిన పార్టీ కీలక కార్యకర్తల సమావేశానికి బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన నేపథ్యంలో ఇందారం బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన గులాబీ జెండాలు, తోరణాలను సర్పంచ్ తొలగించడమే వివాదానికి దారితీసింది. వాటిని చెత్త ట్రాక్టర్లో తరలించారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు.ఈ చర్యపై ప్రశ్నించిన నాయకులపై సర్పంచ్ అనుచరులతో కలిసి దాడికి యత్నించారని, ప్రాణహాని బెదిరింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నాయకుడు మహమ్మద్ అమిమ్ను లక్ష్యంగా చేసుకుని చంపుతాం అంటూ బెదిరింపులు చేసినట్లు ఆరోపించారు. అంతేకాదు,గ్రామ పంచాయతీ సిబ్బందిని వ్యక్తిగత పనులకు వినియోగిస్తున్నారని ప్రజా సమస్యలను పూర్తిగా పక్కనబెట్టారని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. ప్రజల తరఫున ప్రశ్నించిన వారిపై దాడులు చేయడం తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు అరవింద్ రావు, నాయకులు అర్నె సమ్మయ్య, పెద్దపల్లి రమేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటం ఆపేది లేదు సర్పంచ్ తీరుపై గ్రామంలో అసంతృప్తి ఉధృతంగా పెరుగుతోంది. వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆందోళనలను మరింత తీవ్రం చేస్తాం అని హెచ్చరించారు.

# మండలంలో అంబేద్కర్ జయంతి ఘనోత్సవాలు

**అంబేద్కర్ ఆశయాలే సమానత్వానికి మార్గం**

**- మంత్రి వివేక్ వెంకటస్వామి**



**జైపూర్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమానికి మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిందని పేర్కొన్నారు.సమాజంలో అణగారి న వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు. మండల వ్యాప్తంగా శోభాయాత్రలు, నినాదాలతో వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ఇదిలా ఉండగా కార్యక్రమం అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకుడు అంబల్ల రవి నూతనంగా కొనుగోలు చేసిన కారును మంత్రి వివేక్ వెంకటస్వామి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వాహనాన్ని స్వయంగా స్టార్ట్ చేయడంతో అక్కడ ఉన్న కార్యకర్తలు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు.అంబల్ల రవికి మంత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ,ప్రజల సేవలో మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బంబారాలో అంబేద్కర్ జయంతి ఆశయాల జ్యోతి వెలిగించిన గ్రామం



**కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ ఏప్రిల్ 14** బంబారా గ్రామం... సాధారణంగా నిశ్శబ్దంగా కనిపించే ఈ పల్లె, ఈరోజు మాత్రం ఒక గొప్ప ఆలోచన, ఒక మహానుభావుడి స్ఫూర్తితో మార్మోగింది. గ్రామపంచాయతీ కార్యాలయం ప్రాంగణం అంబేద్కర్ ఆశయాల జ్యోతి వెలిగిన పవిత్ర వేదికగా మారింది.సర్పంచ్ బెండరే కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన భారతరత్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా, గంభీరంగా జరిగాయి. అంబేద్కర్ చిత్రపటాన్ని పూలతో అలంకరించి, పూలమాలలు వేసిన ఆ క్షణం... అక్కడ ఉన్న ప్రతి ఒక్కరి మనసుల్లో గౌరవం, గర్వం కలగలిపిన భావోద్వేగాలను నింపింది.కార్యక్రమానికి హాజరైన ఉప సర్పంచ్ జాడి సంతోష్, వార్డు సభ్యులు ఆకారపు శైలేష్, లోహబడే ఉమేష్, గ్రామ పెద్దలు జాడి కచురు, పెట్కర్ సతీష్, మహాత్మే, దికొండ మహేశ్, కృష్ణ తదితరులు ఒకే వేదికపై చేరడం గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. పెద్దలు, యువత, మహిళలు---అందరూ ఒకే సంకల్పంతో పాల్గొనడం ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా మారింది.వక్తలు మాట్లాడిన ప్రతి మాటలో అంబేద్కర్ జీవితం ప్రతిధ్వనించింది. “అణగారిన వారికి న్యాయం అందించాలి... విద్యతోనే ఎదగాలి... సమానత్వం కోసం పోరాడాలి...” అనే సందేశాలు అక్కడున్న ప్రతి హృదయాన్ని తాకాయి. అంబేద్కర్ చూపిన మార్గం కేవలం చరిత్రలో కాదు, మన రోజువారీ జీవితంలో ఉండాలని వారు పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా యువతకు ఇచ్చిన సందేశం గుండెల్లో ముద్ర వేసింది “చదువు మీ ఆయుధం... సమానత్వం మీ లక్ష్యం... సేవే మీ మార్గం కావాలి” అని పిలుపునిచ్చారు.ఈ వేడుకలు కేవలం జయంతి కార్యక్రమంగా కాకుండా, ఒక సామాజిక చైతన్య యాత్రగా మారాయి. గ్రామంలో ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తామని సంకల్పం వ్యక్తం చేయడం ఈ కార్యక్రమానికి నిజమైన విజయంగా నిలిచింది.ముగింపులో అందరూ కలిసి అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పిస్తూ...“ఆయన చూపిన మార్గమే మన భవిష్యత్తు” అనే నినాదంతో కార్యక్రమాన్ని ముగించారు.బంబారా గ్రామంలో వెలిగిన ఈ జ్యోతి... ఇంకా ఎన్నో హృదయాలను వెలిగించాలని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు 'అరైవ్ అలైవ్' కార్యక్రమం

## ట్రాఫిక్ నియమాలపై అవగాహనతోనే ప్రాణ రక్షణ

### డీజీపీ శివధర్ రెడ్డి



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 14 ,( ప్రజాజ్యోతి )** నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిళలతో కలిసి పాల్గొన్నారు. డీజీపీకి గుస్సాడీ నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం వల్ల జరిగే ప్రమాదాలు కుటుంబాలను తీవ్రంగా దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించరాదని హెచ్చరించారు. రాష్ట్రంలో అధిక శాతం మరణాలు రోడ్డు ప్రమాదాల వల్లనే జరుగుతున్నాయని, ఇది ఆందోళనకరమని అన్నారు. ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేసి, అవగాహన పెంపొందించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో అన్ని గ్రామాల్లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. వారోత్సవాలకే పరిమితం కాకుండా ఎల్లప్పుడూ రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, గ్రామస్థులు ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకోవడమే కాకుండా, ఇతరులకు కూడా తెలియజేయాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, జీవితం అమూల్యమని దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సురక్షితంగా ఇళ్లకు చేరుకోవడమే 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రత వారోత్సవాల గోడప్రతులను ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి డీజీపీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, సాయికిరణ్, డిపిఓ శ్రీనివాస్, డిఎంహెచ్వో రాజేందర్, ఎంవిఐ మహేందర్, సర్పంచ్ వనజ, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అంకుస్పాపూర్‌లో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండలంలోని అంకుస్పాపూర్ గ్రామపంచాయతీలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ టేకం గంగారం, ఉప సర్పంచ్ లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం గ్రామంలో ఈ సందర్భంగా సర్పంచ్ టెకం గంగారాం మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన రచించిన భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకంగా నిలిచి, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను స్థాపించడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు.అంబేద్కర్ దళితులకు మాత్రమే కాకుండా సమాజంలోని అన్ని వర్గాలకు స్ఫూర్తిగా నిలిచారని, సామాజిక న్యాయం సాధన కోసం ఆయన చేసిన కృషి దేశానికి ఆదర్శమని అన్నారు.అంబేద్కర్ ఆశయాలను నేటి తరానికి ఆదర్శంగా తీసుకోవాలని, విద్యా ప్రాముఖ్యతను గుర్తించి ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొని అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే గ్రామస్తులు రాజేశ్వర్, లింగన్న, దేవాజ్జి, శ్రీను తదితరులు పాల్గొనగా, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జార్జి రెడ్డి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

-- పీడీ ఎస్ యు డిమాండ్



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో జార్జి రెడ్డి 54వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి మాట్లాడుతూ యూజీసీ సమానత్వ ప్రోత్సాహ నిబంధనలను తక్షణమే అమలు చేయాలని, అలాగే వికసిత్ శిక్ష అధిష్ఠాన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో మతోన్మాదం, ఫాసిజానికి వ్యతిరేకంగా విద్యార్థులు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పిడిఎస్యు స్థాపన ద్వారా జార్జి రెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల హక్కుల కోసం పోరాడారని ఆయన గుర్తుచేశారు. కుల, మత భేదాలకు అతీతంగా శాస్త్రీయ విద్యా విధానం అమలు కావాలని ఆయన ఆకాంక్షించినట్లు తెలిపారు.1972 ఏప్రిల్ 14న జార్జి రెడ్డిని హత్య చేయడం అత్యంత దురదృష్టకరమని పేర్కొంటూ, ఆయన స్ఫూర్తితో నేటి విద్యార్థి నాయకులు విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు.జార్జి రెడ్డి ఇచ్చిన “జీనా హైతో మార్నా సీఖో, కదం కదం పర్ లడ్నా సీఖో” అనే నినాదం విద్యార్థుల్లో విప్లవాత్మక చైతన్యం నింపిందని తెలిపారు. ఆయన విద్యలోనూ ప్రతిభ చూపి అణు భౌతిక శాస్త్రంలో గోల్డ్ మెడల్ సాధించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు మండల నాయకులు, జిల్లా నాయకులు, హాస్టల్ కమిటీ సభ్యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా భారతరత్న విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించిన సిర్పూర్(టి) శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)** నియో జకవర్ వర్గంలోని కాగజ్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన సిర్పూర్ (టి) ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారతరత్న, డా.బాబాసాహెబ్ అంబేద్కర్ రచిం చిన రాజ్యాంగం వల్లనే ఈరోజు భారతదేశం ఏకతాటిపై నడుస్తుం దని అన్నారు. అవిచ్ఛిన్న భూభాగంగా ఉన్నదని తెలియజేశారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని పాల్వాయి హరీష్ రావు హామీ ఇచ్చారు

## అంబేద్కర్ జయంతి సందర్భంగా మున్సిపల్ పరిశుద్య కార్మికులను సన్మానించి సిర్పూర్(టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు



**ఏప్రిల్ 14, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ పట్టణంలో పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం అంబేద్కర్ జయంతి సందర్భంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులైన గౌరి, వెంకటి, పాపయ్య లను శాలువాలతో ఘనంగా సన్మానించి కరించారు. పారితోషికం అందజేశారు. ఈ సందర్భం గా శాసనసభ్యులు పాల్వాయి హరీష్ రావు మాట్లాడుతూ. మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పట్టణ ప్రగతిలో గొప్ప సేవ అందిస్తున్నారని వారిని ఇతోధికంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా సన్మానించుకోవడం ద్వారా సమాజానికి మంచి సందేశం ఇచ్చిన వారమవుతామని తెలిపారు.

## ఆగర్వాడలో "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమానికి ఎస్సై ఎన్. మధుకర్

**కేరమేరి । ఏప్రిల్ 14 । ప్రజా జ్యోతి** ఆగర్వాడ గ్రామ పంచాయితీ పరిధి లో "మంగళవారం అరైవ్ అలైవ్" అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు గ్రామ పంచాయి తీ సర్పంచ్ వడుగురే రోజ సోనాజీ గారు తెలిపారు. "పోలీసులు మీకోసం" కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమానికి ఎస్సై ఎన్. మధుకర్ గారు నిమ్మగూడ గ్రామాన్ని సందర్శించనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సాయంత్రం 5 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. కావున ఆగర్వాడ గ్రామ పంచాయితీ పరిధిలోని ప్రజలు, యువత అందరూ తప్పకుండా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ గారు కోరారు.



## పోలీస్ అక్కలతో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి మాట మంతి





జాతీయ స్థాయిలో స్కోచ్ అవార్డు సాధించిన సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలను, పోలీస్ అక్కలను అభినందించిన రాష్ట్ర డీజీపీ బి.శివధర్ రెడ్డి



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 14 ,( ప్రజాజ్యోతి ).** రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి మంగళవారం నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ లోని నూతన పోలీసు బ్రీఫింగ్ హాల్‌లో పోలీస్ అక్కలతో ప్రత్యేకంగా మాటామంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ప్రతిష్టత్మాకంగా రూపొందించిన "పోలీస్ అక్క"కార్యక్రమానికి జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన స్కోచ్ అవార్డు లభించిన సందర్భంగా రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలని పోలీస్ అక్కలను హృదయపూర్వకంగా అభినందించారు.రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి పోలీస్ అక్కలతో ఆత్మీయంగా మమేకమై, వారి సేవలను కొనియాడుతూ వారికి అభినందనలు తెలిపారు.సమాజంలో విద్యార్థినిలు,మహిళల భద్రతలో పోలీస్ అక్కలు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థినిల్లో సాన్నిహిత్యం పెంచుతూ, మహిళలకు ధైర్యం కల్పించే విధంగా పనిచేయాలని సూచించారు. భవిష్యత్తులో పోలీస్ అక్కలు మరింత సమర్ధవంతంగా సేవలు అందించి జిల్లాకి రాష్ట్రానికి ముఖ్యంగా మన పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ అక్కలు తమ సేవా అనుభవాలు, ఎదురైన సవాళ్లు, సాధించిన విజయాలను డీజీపీ గారితో పంచుకున్నారు. జిల్లా ఎస్పీ ప్రోత్సాహం, మార్గదర్శకత్వం వలననే ఈ రోజు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందగలిగామని పోలీస్ అక్కలు వివరించారు. ఈ విజయానికి కారణమైన అవకాశాన్ని కల్పించినందుకు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, గారికి పోలీస్ అక్కలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జాతీయ స్థాయిలో సాధించిన ఈ గుర్తింపును పురస్కరించుకుని పోలీస్ అక్కలకు రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి గారి చేతుల మీదుగా స్కోచ్ రిప్లికా అవార్డు సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డితో పాటు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీనా, నిర్మల్ ఏ ఎస్పీ సాయి కిరణ్, జిల్లా పోలీసు అధికారులు, పోలీస్ అక్కలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ వల్లే ఎమ్మెల్యేనయ్యా

-ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి



**నెరడిగొండ, ఏప్రిల్ 14:ప్రజాజ్యోతి :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల ఫలితంగానే ఈరోజు తాను ఎమ్మెల్యేగా మీ ముందు ఉన్నానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. నెరడిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, రక్తదాతలను అభినందించారు. ఇదే క్రమంలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన నూతన బోరును కూడా ఆయన ప్రారంభించారు. ఆయన లేకపోతే ఓటు హక్కు లేదు.. పదవులూ లేవు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు: సమాజమే ఆయన పుస్తకం:బాబాసాహెబ్ ఎన్నో వేల పుస్తకాలు చదివారు. కానీ అంతకంటే ఎక్కువగా ఈ సమాజాన్ని, ఇక్కడి అసమానతలను లోతుగా అధ్యయనం చేసి మనకు అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించారు." ఓటు హక్కు - ఒక వజ్రాయుధం:నాడు అంబేద్కర్ రాజ్యాంగంలో ఓటు హక్కు కల్పించకపోయి ఉంటే.. భారత సమాజ గతి ఏమయ్యేదో ఒక్కసారి ఆలోచించాలి. సామాన్యుడికి కూడా తన నాయకుడిని తనే ఎన్నుకునే గొప్ప ప్రజాస్వామ్య అధికారాన్ని ఆయన కల్పించారు." రిజర్వేషన్ల ఫలం: అట్టడుగు వర్గాలకు రాజకీయంగా, సామాజికంగా గుర్తింపు రావడానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమని, ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అంబేద్కర్ సంఘం సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## బ్లూ కోల్ట్ సిబ్బందికి హెల్మెట్లు పంపిణీ

**అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని బ్లూ కోల్ట్ సిబ్బందికి హెల్మెట్లు పంపిణీ చేసిన రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 14 ,( ప్రజాజ్యోతి ).**నిర్మల్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల బ్లూ కోల్ట్ సిబ్బందికి ఈరోజు రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, ఐపీఎస్ గారి చేతుల మీదుగా హెల్మెట్లను పంపిణీ చేయడం జరిగింది.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్‌కు 2 హెల్మెట్ల చొప్పున మొత్తంగా 20 పోలీస్ స్టేషన్లకు 40 హెల్మెట్లు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది భద్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ విధులు నిర్వహించే సమయం లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా తమ ప్రాణ భద్రతను కాపాడుకోవడంతో పాటు ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డితో పాటు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ,భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీనా , నిర్మల్ ఏ ఎస్పీ సాయి కిరణ్ జిల్లా పోలీసు అధికారులు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల బ్లూ కోల్ట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓవర్‌టేకింగ్‌కు నో చెప్పండి డీజీపీ సూచన

**గంజాల్ టోల్ ప్లాజా వద్ద హెవీ డ్రైవర్లకు ఫస్ట్ ఎయిడ్ కిట్ల పంపిణీ చేసిన డీజీపీ శివధర్ రెడ్డి**

**రోడ్డు భద్రత దృష్ట్యా వాహనాలకు "అరైవ్ అలైవ్" రేడియం స్టిక్కర్లు అతికింపు**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 14 ,( ప్రజాజ్యోతి ).**రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణ భద్రతను పెంపొందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లాలోని సోన్ మండలం గంజాల్ టోల్ ప్లాజా వద్ద రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి హెవీ వాహన డ్రైవర్లకు ఫస్ట్ ఎయిడ్ కిట్లను పంపిణీ చేశారు. అదేవిధంగా వారి వాహనాలపై అరైవ్ అలైవ్ రేడియం స్టిక్కర్లను అతికించి పలు సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాల సమయంలో తక్షణ సహాయం అందించేందుకు ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఎంతో ఉపయోగపడతాయని, ప్రతి డ్రైవర్ రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఓవర్ టేక్ చేయకూడదని, ప్రతి వాహన దారుడు లెఫ్ట్ సైడ్ లోనే వాహనం నడపాలని డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డితో పాటు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీనా నిర్మల్ ఏ ఎస్పీ సాయి కిరణ్ జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది, హెవీ వాహన డ్రైవర్లు పాల్గొన్నారు

## అంబేద్కర్ భవన్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 14 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో మంగళవారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ముందుగా పంచశీల జెండా ఎగురవేశారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వలన గావించారు. పలువురు అధికారులు, సంఘాల నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ గొప్పతనాన్ని వివరించారు. భారత రాజ్యాంగ రచనలో ఆయన పోషించిన పాత్రను గుర్తు చేశారు. ప్రపంచం గర్వించదగ్గ మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ ను మార్గదర్శకంగా తీసుకొని మెరుగైన భారతదేశం నిర్మాణానికి తోడ్పాటు అందించాలని తెలిపారు.పలువురు విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ జయంతి వేడుకల్లో ఆర్డీవో రత్నకళ్యాణి, ఎస్సీ, బిసి సంక్షేమ అధికారులు దయానంద్ శ్రీనివాస్, సిపిఒ జీవరత్నం, తహసిల్దార్ లు రాజు, ప్రభాకర్, ఇతర అధికారులు, పలువురు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మరింత చేరువగా పోలీసింగ్

**నూతన భరోసా భవనం ప్రారంభించిన రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 14 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లాలో ప్రజలకు మరింత చేరువగా, బాధితులకు తక్షణ సహాయం అందించే లక్ష్యంతో నూతనంగా నిర్మించిన భరోసా భవనాన్ని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా, మొదటగా భరోసా ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. అనంతరం పోక్సో కేసుల బాధితులకు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే, కుటుంబ విభేదాల వల్ల విడిపోయి మళ్లీ కలిసిన జంటలకు ప్రోత్సాహకంగా గిఫ్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర డీజీపీ మాట్లాడుతూ మహిళలు మరియు బాలలపై జరిగే నేరాలకు వేగవంతమైన స్పందనతో పాటు, బాధితులకు అన్ని విధాల సహాయం అందించడంలో భరోసా కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తో పాటు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీనా నిర్మల్ ఏ ఎస్పీ సాయి కిరణ్ జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది,షి టీమ్, భరోసా సిబ్బంది ఉన్నారు.

## ఖమన గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు వైభవంగా



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు ఖమన గ్రామ పంచాయతీలో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ సునీత, ఉప సర్పంచ్ లాహు కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి గ్రామ పెద్దలు, నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. సామాజిక సమానత్వం, న్యాయం కోసం అంబేద్కర్ చేసిన సేవలను వక్తలు స్మరించుకున్నారు.యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ పోషం, గ్రామ ప్రజలు మరియు ఇతరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో నిర్వ హించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో

**పాల్గొన్న సిర్పూర్(టి) ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ రావు**



**ఏప్రిల్ 14, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాంప్లెక్స్ లో నిర్వహించిన డా.బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల లో పాల్గొన్న సిర్పూర్ (టి) ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ రావు జిల్లా కలెక్టర్ కె హరిత, అడిషనల్ కలెక్టర్ డేవిడ్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవాలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు సుగుణ, శ్యాం నాయక్,గ్రంథాల య చైర్మన్ అనిల్ అధికారులతో కలిసి సిర్పూర్(టి) శాసన సభ్యులు పాల్వాయి హరీష్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారత రత్న, డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని, బడుగు బలహీన వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

## ఖానాపూర్ బార్ అసోసియేషన్ లో డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి



**ఖానాపూర్ ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి)** ఖానాపూర్ కోర్టు లో 135 వ బిఆర్ అంబేద్కర్ జయంతిని మంగళవారం న్యాయవాదులు ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియే షన్ అధ్యక్షులు మట్టేరి రాజశేఖర్ మాట్లాడుతూ బాబాసాహెబ్ న్యాయవాది గా రాజ్యాంగ రూపకర్తగా, సమానత్వానికి ప్రతీకగా నిలిచారని వారి సేవలను కొనియాడారు కార్యక్రమంలో ఏజిపి ఆసిఫ్ అలీ,న్యాయవాదులు బక్కశెట్టి కిషోర్,వినయ్,అంజర్,షబ్బీర్ పాషా, షేక్ ఖదీర్,నరేంద్ర నాథ్,భూమి రవి,రాజశేఖర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చూపిన మార్గం లో అందరూ నడుచుకోవాలి

**సిరికొండ సర్పంచ్ బొడ్డు దత్తాత్రి**
**సిరికొండ లో ఘనంగా అంబే ద్కర్ జయంతి వేడుకలు**



**సిరికొండ, ఎప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్క ర్ చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సిరి కొండ గ్రామ పంచాయతీ స ర్పంచ్ బొడ్డు దత్తాత్రి పిలుపు నిచ్చారు. సిరికొండ మండల కేంద్రంలో ఉన్న గ్రామపంచా యతీ కార్యాలయం వద్ద భార తరత్న డాక్టర్ బి.ఆర్. అంబే ద్కర్ 135వ జయంతిని పుర స్కరించుకుని 14 ఏప్రిల్ 202 6 మంగళవారం అంబేద్కర్ జయంతి జరుపుకునే శుభ సందర్భంగా సిరికొండ సర్పంచ్ బొడ్డు దత్తాత్రి మాట్లాడుతూ అన్నివర్గాల వారికి ప్రభుత్వ పథకాలు అందేలా దేశ ప్రజలందరూ స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతత్వం మూడు సూత్రాల మీద దేశాన్ని ముందుకు తీసుకుపోవలసిన అవసరం ఉన్నదని డాక్టర్ బి.ఆర్. అంబే ద్కర్ గొప్ప దూరదృష్టి కలిగిన మహా నాయకుడు, భారత రాజ్యాంగ నిర్మాత, సమాజంలో విద్య, సమానత్వం, హక్కుల కోసం పోరాడిన మహానుభా వుడు, మనందరికీ ఆదర్శమని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా చదువుకోవాలని "చదువు పులి పాలు లాంటిది తాగి నవాదు గర్జిస్తాడు" విద్య స మానత్వం, హక్కులను పొందండి. అని డాక్టర్ బి.ఆర్.అం బేద్కర్ ఆనాడే మనందరికీ హితవు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరికొండ గ్రామ ఉపసర్పంచ్ తోకలరా జు, వార్డ్ మెంబర్లు సందీప్, రామారావు, మల్లేష్, ముక్రం, భీమ్రావు పటేల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఇ మామ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ ఇమామ్, మైనార్టీ చై ర్మన్ రంజాన్, గ్రామ పెద్దలు గౌ డ్ల రాజన్న, గోర్బండ్ బాలాజీ, పెంట గంగాధర్, శివ శంకర్, అజ్గర్, రత్నాపూర్ శంకర్, గు రుమూర్తి, పెంటన్న, ఎల్లయ్య, శ్రీను, గెడం దత్తు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అనిల్ కుమార్, దత్తు , ప్రవీణ్, లక్ష్మణ్, పంచా యతీ సెక్రెటరీ సూర్య ప్రకాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాల గోడప్రతులు ఆవిష్కరణ

**ఫైర్ సేఫ్టీపై ప్రజల్లో అవగాహన పెంచాలి**
**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 14 ,( ప్రజాజ్యోతి )** నిర్మల్ జిల్లా కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో గోడప్రతులను ఆవిష్కరించారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు జరగనున్న వారోత్సవాలను సమర్థవంతంగా, ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అగ్నిప్రమాదాల నివారణలో ముందస్తు జాగ్రత్తలు అత్యంత కీలకమని తెలిపారు. విద్యాసంస్థలు, ఆసుపత్రులు, పెట్రోల్ బంకులు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, జనసంచా రం అధికంగా ఉండే ప్రదేశాలలో అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజల్లో ఫైర్ సేఫ్టీపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు, డెమోలు, శిక్షణ శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులకు అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగా హన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ప్రభాకర్, అధికారులు శివాజీ తదితరులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను సాధించాలి

**ఉట్నూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**



**ఉట్నూర్, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి )** ఉట్నూర్ ఐబి చౌరస్తాలో మంగళవారం అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్, ఉట్నూర్ మాజీ జెడ్పిటిసి చారులత రాథోడ్, ఉట్నూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అనిత శ్రీనివాస్ జాదవ్, వివిధ పార్టీల నాయకులు, ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే రిజర్వేషన్ ఫలాలు వచ్చాయని అన్నారు. ఈ వేడుకల్లో అదిలాబాద్ డిసిసి ఉపాధ్యక్షులు లింగంపల్లి చంద్రయ్య అదిలాబాద్ ఆర్టిఏ సభ్యులు దూట రాజేశ్వర్, నేతకాని సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తపెల్లి మహేందర్,ఎస్సీ సెల్ కన్వీనర్ బిరుదుల లాజర్, ఉపాధ్యాయ సంఘ నాయకులు ఆడే ప్రకాష్, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు శ్రీరామ్ నాయక్, బిజెపి జిల్లా కార్యదర్శి కొండేరి రమేష్, వివిధ పార్టీల నాయకులు ఉద్యోగ సంఘ నాయకులు అంబేద్కర్ అసోసియేషన్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సోనాల మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలు.



**సోనాల మండలం. ఏప్రిల్, 14 (ప్రజాజ్యోతి )**నవభారత నిర్మాత, దార్శనికుడు, గొప్పత త్వవేత్త, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135 వ జయంతి వేడుకల ను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు మరియు వివిధ పార్టీల నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా మండల అధ్యక్షులు అమృత్ పాటిల్ మాట్లాడుతూ, ఆయన ఏ వర్గానికి, ఏ కులానికి పరిమితం కాలేదని జాతి ఉన్నతి కోసం, దేశ అభివృద్ధి కోసం అనునిత్యం శ్రమించిన మహానుభావుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మల్లేష్ గారు సోనాల సర్పంచ్ యాల బిందుజ సుధీర్ రెడ్డి, జుఇఞ ఎంపీపీ. తుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు మద్దెల మహేష్ ,అమృత్ పాటిల్, బొమ్మెత సంజయ్, బూర్తుల స్వామి, కాప్పి దత్తాత్రి, బోరిగపు రాజారాం, సుదర్శన్, భూషణ్. పలువురు నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు

**సహా పంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**ఖానాపూర్ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా డిసిసి అధ్యక్షులు , ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారి అధ్యక్షతన నిర్మల్ పట్టణంలోని గొల్లపేట్ అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి సందర్భంగా మహనీయుడి విగ్రహానికి ఘన నివాళి అర్పించిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు. అనంతరం. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి 'సహా పంక్తి భోజనం'చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ గారి బాటలో నేటి తరం ఉన్నత చదువులు చదువుకొని భారత రాజ్యాంగ రక్షణలో భాగస్వాములు అవ్వాల న్నారు. దేశంలో రాజ్యాంగ రక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని బిజెపి రాజ్యాంగాన్ని అనాగర్చే ప్రయత్నాలు ఎన్ని చేసిన అది సాధ్యం అవ్వదు, పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ గారి ఆదేశాల మేరకు సహా పంక్తి భోజన కార్యక్రమం ఏర్పాటు చేశాం, అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీహరి రావ్ గారు , ఇంద్రకరణ్ రెడ్డి గారు , నిర్మల్ మున్సిపల్ చైర్మెన్ లైబ్రరీ చైర్మెన్ , జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఫ్రంటల్ ఆర్గనైజేషన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకండి తగ్గించాలి



**సారంగాపూర్, ఏప్రిల్ 14,ప్రజా జ్యోతి** మండలంలోని తాండ్ర గ్రామ సర్పంచ్ కొప్పుల వెన్నెల -నర్సయ్య ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంకు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంపీవో అబ్దుల్ అజీజ్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించేందుకు స్టీల్ బ్యాంకును ప్రారంభించుకోవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులను పూలమల శాలువతో ఘనంగా సత్కరించారు. ఉప సర్పంచ్ లక్ష్మీ గంగన్న, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి ఎస్ఐ శ్రీకాంత్



**సారంగాపూర్, ఏప్రిల్ 14,ప్రజా జ్యోతి** రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా డా,, బి.ఆర్ అంబేద్కర్ మహనీయుడి జయంతి సందర్భంగా కొట్ల(దీ) గ్రామంలో సమావేశం నిర్వహించరు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులకు రోడ్డు భద్రత నియమాల పైన అవగాహన కల్పిస్తూ, నియమాలు పాటించేలా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బల్గురి అజయ్, ఉప సర్పంచ్ ఇప్ప శ్రీకాంత్ రెడ్డి,పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రాములు, ప్రణీత్ రెడ్డి, ఇక్బాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**– ఆడే గజేందర్**



**సోనాల ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి ):** సోనాల మండలం లోని ఘన్పూర్ గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామాన్ని సందర్శించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్, స్థానిక సర్పంచ్ మాడావి రమాదేవి మరియు గ్రామస్తులతో కలిసి పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించిన ఆడే గజేందర్ గారి దృష్టికి గ్రామస్తులు పలు సమస్యలను తీసుకువచ్చారు తాగునీరు, రహదారులు, ఇతర మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను వివరించారు వాటిపై స్పందించిన గజేందర్ గారు, ప్రజల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటా మని, ప్రజలతో కలిసి పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాడావి రమాదేవి, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు,గ్రామ నాయక్ ,గ్రామ పటేల్, డీసీసీ కార్యదర్శులు లోలపు పోశెట్టి,హరిసింగ్, నాయకులు నరేందర్, యండి సద్దాం, మునేశ్వర్ సోమన్న, బశెట్టి సుదర్శన్, బోయ రాజు తదితరులు ఉన్నారు.

## దుబార్ పేట్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి



**ఇచ్చోడ రూరల్, ఏప్రిల్ 14, (ప్రజా జ్యోతి)** ఇచ్చోడ మండలంలోని దుబార్ పేట్ గ్రామపంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాశ్లె ప్రవీణ అంబేద్కర్ చిత్ర పటానికి పూ ల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామ పెద్ద లు, సర్పంచ్, వార్డ్ సభ్యులు పంచాయితీ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొని బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించా రు. ఈ సందర్భంగా సర్పంచ్ కాశ్లె ప్రవీణ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను గుర్తు చేసుకుంటూ, సమానత్వం, న్యాయం,విద్యా ప్రాము ఖ్యతపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారం దరికీ సర్పంచ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ సిడాం ఆనందరావు, వార్డు సభ్యులు పవన్ కుమార్, వినోద్, ఇస్రుబాయి, జ్యోతి, గ్రామస్తులు పాల్గొ న్నారు.

## ఉట్నూర్ నూతన మొబైల్ షాప్ ల సంఘం ఎన్నిక

**ఉట్నూర్, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి)**ఉట్నూర్ లో మొబైల్ షాప్ ల యజమానులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉట్నూర్ మొబైల్ షాప్‌లో నూతన సంఘాన్ని ఎన్నుకున్నట్లు మొబైల్ షాప్ ల యజమానులు తెలిపారు. ఉట్నూర్ మొబైల్ షాప్‌ల యూనియన్ నూతన అధ్యక్షులుగా సజన్ లాల్, ఉపాధ్య క్షులు గా సలావొద్దీన్ క్యాషియర్ గా బాలు, యూసుఫ్ లను ఉట్నూర్‌లోని 23 మొబైల్స్ షాప్స్‌ల యజమానులు సమా వేశం లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని. ఆ సంఘం నూతన అధ్యక్షులు ఉప అధ్యక్షులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుకాణానికి వచ్చే వినియోగదారులని ప్రేమతో మాట్లాడాలని వారికి కావలసిన అసెసరీస్ యూనియన్ ఫిక్స్ చేసిన ధరలకే అమ్మాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ చెందిన అన్ని మొబైల్ షాపు యజమానులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్

**ఉట్నూర్ ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్**



**ఉట్నూర్, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి )** అణ గారిన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు భార త రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఉట్నూర్ ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మట్ అన్నారు. మంగళవారం ఉట్నూర్ ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పిఓ, అధికారులు ఉద్యోగులు ప్రత్యేక పూజలు చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిఓ యువరాజ్ మర్మట్ మాట్లాడుతూ సమాజంలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం అందించాలనే విధంగా రాజ్యాంగ కల్పన చేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియా డారు. యువత మహనీయులు చూపిన బాటలో న డుస్తూ ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ జయంతి కార్యక్రమంలో ఉట్నూర్ ఐటిడిఏ పివిటిజి ఆత్రం భాస్కర్,పరిపాలన అధికారి దామోదర్ స్వామి,మేనేజర్ శ్యామల దేవి, కార్యాలయ వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుత్పాల గ్రామంలో సీసీ రోడ్డు పనుల ప్రారంభం



**నేరడిగొండ, ఏప్రిల్ 14:( ప్రజాజ్యోతి):** మండలంలోని గుత్పాల గ్రామంలో అభివృద్ధి పనులు జోరందుకున్నాయి. గ్రామస్తుల చిరకాల కోరిక మేరకు రూ. 5 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ పెందూర్ లక్ష్మి బాయి భీంరావ్, ఉప సర్పంచ్ లింగంపల్లి రమ సురేష్ మంగళవారం కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం: సర్పంచ్, ఉప సర్పంచ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, మౌలిక సదుపాయా ల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు మంజూరు చేయించి, గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రముఖులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో: ఒడ్డేపల్లి సురేష్, గోడం జుగేందర్,దావుల శివయ్య, చుంచు రాజు, గుమ్ముల గణేష్,ఒడ్డేపల్లి ఛత్రపతి, భోగి ప్రశాంత్, దావుల పద్మ మరియు ఇతర మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కో సం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగం తోనే రిజర్వేషన్ల అమలు**

**రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమీషన్ స భ్యురాలు కుస్రం నీలాదేవి**



**సిరికొండ, ఏప్రిల్ 14, (ప్రజా జ్యోతి)** బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి బిఆర్ అంబేద్కర్ ఆశ య సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కు స్రం.నీలాదేవి అన్నారు. అంబే ద్కర్ జయంతి సందర్భంగా సి రికొండ మండలంలోని రాయి గూడ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని అంబేద్కర్ చిత్ర పటానికి పుల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి మాట్లాడుతూ అం బేద్కర్ రాసిన రాజ్యాంగం తోనే ప్రతి ఒక్కరికి రిజర్వేషన్లు అందుతున్నాయని, 18 ఏం డ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓ టు హక్కును కల్పించిన మ హనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. దళితులు, గిరి జనులు విద్యావేత్తలుగా ఎద గాలని ఆకాంక్షించారు. సమ సమాజం ఏర్పాటుకు ప్రతి ఒ క్కరూ కృషి చేయాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెందూర్ లక్ష్మ ణ్ రావు, గ్రామ పటేల్ పంద్రం హన్మంత్ రావు, పంద్రం భీంరా వు, వార్డు సభ్యులు పంద్రం మంజుల, సిడాం రేణుకా బా యి, పెందూర్ లక్ష్మీబాయి, విశ్వేశ్వర్ రావు, భీంరావు, తది తరులు పాల్గొన్నారు. నిధులు మంజూరు చేయించి, గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామనివారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రముఖులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో: ఒడ్డేపల్లి సురేష్, గోడం జుగేందర్,దావుల శివయ్య, చుంచు రాజు, గుమ్ముల గణేష్,ఒడ్డేపల్లి ఛత్రపతి, భోగి ప్రశాంత్, దావుల పద్మ మరియు ఇతర మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.